వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 12 మే 2025


# తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

### ప్రాణాలతో బయటపడ్డ ఐదు మంది

**రాజంపేట అర్బన్, మే11 ప్రభాతవార్త :**



కడపరేణిగుంట జాతీయ రహదారిలో నందలూరు మంటపంపల్లె మార్గ మధ్యంలో ఓ ఘోర ప్రమాదం త్రుటిలో తప్పింది. తిరుపతి నుంచి నంద్యాలకు వెళుతున్న కారు టైరు పగిలి పోయింది.అదే సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని కారు డ్రైవర్ తప్పించ బోయే క్రమంలో కారు రోడ్డు పక్కన ఎండిపోయి ఉన్న పిచ్చి మొక్కల లోకి దూసుకెళ్లింది. దీంతో కారులో మంటలు వ్యాపించాయి .ఆ మార్గంలో వాహనాల్లో వెళుతున్న వారు కారులో ఉన్న ముగ్గురు మహిళలను, ఇద్దరు పురుషులను వెంటనే బయటకు తీశారు. దీంతో కారులో ప్రయాణిస్తున్న వారంతా సురక్షితంగా బయటపడ్డారు. విషయాన్ని అగ్నిమాపక సిబ్బంది కి తెలియ చేయడంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. ఇదిలా ఉంటే కారు అదుపు తప్పి బోల్తా పడి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగేది. కారు బోల్తా పడక పోవడం, కారులో మంటలు వ్యాపించినా కారులోని ప్రయాణికులు సురక్షితంగా బయట పడటంతో పెద్ద ప్రమాదం తప్పింది.

### శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం

# ఆస్తుల బహిరంగ వేలం

**జమ్మలమడుగు, మే 11, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం భూములను ఈ నెల 15వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు దేవస్థానం నందు డిపార్టుమెంట్ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం ద్వారా 3 సంవత్సరాలకు (2025-2026 నుంచి 2027-2028) భూములను బహిరంగ వేలంలో కౌలుకు ఇవ్వడం జరుగుతుందని కార్యనిర్వహణాధికారి ఆర్.విశనాథరెడ్డి తెలిపారు. సర్వే నెంబరు 69లో 1.96 ఎకరాలు, 184/1లో 1.48, 148/2లో 2.32, 184/3లో 0.96 ఎకరాలు, అలాగే 228/2లో 2.37 ఎకరాలు వేలం జరుగుతుందన్నారు. వేలం పాటలో పాల్గొను వారు రూ.వెయ్యి డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. వేలం పాటలు హిందూ దేవాదాయశాఖాధికారుల మంజూరుకు లోబడి జరపబడును. పాత బకాయిలు ఉన్న వారు వేలంలో పాల్గొనరాదన్నారు.

# భువనగిరి పల్లెలో వైభవంగా నృసింహ జయంతి



ప్రత్యేక అలంకరణలు లో లక్ష్మీ నరసింహ స్వామి



భువనగిరి పల్లెలో కలశంతో గ్రామోత్సవం

**రాజంపేట అర్బన్, మే11ప్రభాతవార్త**

లక్ష్మీ నరసింహ స్వామి గోవిందా... గోవిందా... ప్రహ్లాద వరద గోవిందా... గోవిందా ..నమో నారసింహ... అంటూ భక్తులు నరసింహ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం భువనగిరి పల్లెలో భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవములో పాల్గొన్నారు. గ్రామ ప్రభువిధులు కలశంతో ఆలయ పాలకమండలి సభ్యులతో పాటు అర్చకులు ఊరేగింపులో పాల్గొన్నారు. అంతకుముందు తెల్లవారుజామున నరసింహ జయంతిని పురస్కరించుకొని మూల విరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి వెండి కవచ ధారణ చేశారు. నృసింహ సహస్రనామాన్ని పఠించారు. పంచామృత అభిషేకలను చేశారు. రాత్రి లక్ష్మీ నరసింహస్వామి హనుమసేవలో తరించారు. భక్తులు స్వామికి కర్పూర నీరాజనాలు అర్పించారు.

## ఘనంగా పాలేటి గంగమ్మ తల్లి తిరునాల మహోత్సవం



**కమలాపురం మే 11 ప్రభాతవార్త**

మండల పరిధిలో చదిపిరాళ్ల, గొల్లపల్లె గ్రామాల మధ్యన వెలసి ఉన్న మంచాలమ్మ పాలేటి గంగమ్మ తల్లి తిరునాల మహోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది ఆలయ చైర్మన్ కౌణతాల చంద్రశేఖర్రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆహ్వానం మేరకు మధ్యాహ్నం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ చైర్మన్ పూలమాల, శాలువాతో ఎమ్మెల్యేను సన్మానించారు. మండల కన్వీనర్ రాఘవరెడ్డి, నాయకులు వాసుదేవరెడ్డి, మల్లేశ్వర్రెడ్డి, ఖాదర్ బాషా, రమణారెడ్డి, శంకర్రెడ్డి, బీమారెడ్డి, రెడ్డికరీం, అనంతరెడ్డి, మధుసూదన్ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్య పై అవగాహన సదస్సు




**మైదుకూరు, మే 11, ప్రభాతవార్త :**

అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి) వారి ఆద్వర్యం లో ఆదివారం మైదుకూరు పట్టణం లోని వెంకటేశ్వర థియేటర్ ప్రక్కన ఉన్న శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఫంక్షన్ హాల్ నందు ఇంజనీరింగ్ విద్యపై అవగాహన సదస్సును నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. సుధాకర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి) అధ్యాపకులు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఒత్తిడితో ఉన్నారని, విద్యాభ్యాసంలో విద్యార్థికి పూర్తి స్వేచ్ఛ ఉండాలని అప్పుడే ఆ విద్యార్థి లో దాగి వున్న నైపుణ్యం బయటకు వస్తుందని, విద్యార్థి జీవితములో ఇంజనీరింగ్ కళాశాల ఎంపిక చాలా ముఖ్యమని, మంచి పేరు ప్రతిష్ట లతో కూడిన విద్యను అందించే కళాశాలను ఎంచుకోవాలని, ఇంజనీరింగ్ అద్భుతమైన విద్య అని దాన్ని సద్వినియోగం చేసుకుంటే అద్భుతమైన అవకాశాలు వెలువెత్తుతాయని, ఈ ప్రకృతిలో లేనటువంటి వాటిని సృష్టించడంలో ఇంజనీర్ల పాత్ర ముఖ్యమని, తమ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో క్రమశిక్షణ, విలువలు, అన్ని రకాల వసతులతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ అవగాహనా సదస్సులో ఇంజనీరింగ్ కోర్సులలో చేరుటకు ఆసక్తి గల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆధునీకరించిన సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన జెసి ఆదర్శ్ రాజేంద్రన్



కార్యాలయం ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ నైదియాదేవి



నూతన సమావేశ భవనంలో ఐఎస్ఓ సర్టిఫికెట్ చూపుతున్న సబ్ కలెక్టర్

**రాజంపేట అర్బన్, మే11ప్రభాతవార్త**

సుమారు 110 ఏళ్ల చరిత్ర కలిగిన రాజంపేట కార్యాలయానికి ఐ ఎస్ ఓ సర్టిఫికెట్ లభించింది. రాజంపేట సబ్‌కలెక్టరువారి కార్యాలయం పాత భవనములు కాలానుగుణంగా దెబ్బతినడంతో జిల్లా కలెక్టర్ స్పందించి భవనములకు అవసరం అయిన మరమత్తులు ఇప్పుడు ఎందుకు నిధులు కేటాయించారు. ప్రస్తుత అవసరాల నూతన రీతిలో కొన్ని మార్పులు చేర్పులు చేసి కార్యాలయాన్ని నవీకరించారు. నూతన భవనాలను జాయింట్ కలెక్టర్ ఆధర్శ రాజేంద్రన్ ఆదివారం సబ్ కలెక్టర్ వైఖోం నైదియా దేవితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మదనపల్లి సబ్‌కలెక్టర్లు మేఘ స్వరూప్ గౌరవ అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమమునకు రాజంపేట రెవెన్యూ రెవెన్యూ డివిజన్కు సంబంధించిన తహశీల్దార్లు, వారి సిబ్బంది, సబ్‌కలెక్టరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళవారం ఆరెమ్మ తల్లి తిరుణాల..

**సుండుపల్లె, మే 11, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో వెలసిన ఆరెమ్మ తల్లి తిరుణాల మహోత్సవాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ఎర్రపు రెడ్డి ఆరం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం సాయంత్రం అమ్మవారు పత్తి వాండ్ల పల్లె నుండి అంగరంగ వైభవంగా మేళ తాళముల నడుమ ఊరేగింపుగా బయలుదేరి దేవాలయంలో అమ్మవారి సన్నిధానానికి చేరుకుంటారని తెలిపారు.మంగళవారం ఉదయాన్నే అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, కుంకుమార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యుత్ దీపాలంకరణతో చాందిని బండ్లు ప్రదక్షిణలు చేస్తాయని ఆయన పేర్కొన్నారు. మండలంలోని ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను సేకరించి,తిరుణాల మహోత్సవాన్ని తిలకించవలసిందిగా ఆయన కోరారు.

# నల్లచెరువు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### కంటైనర్‌ను ఢీకొన్న కారు... ముగ్గురు అన్నదమ్ములు మృతి

**మదనపల్లెక్రైం, మే 11 ప్రభాతవార్త :**



జయచంద్ర (ఫైల్)



నాగేంద్రుడు (ఫైల్)

శ్రీసత్యసాయి జిల్లా నల్లచెరువు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మదనపల్లె పట్టణంకు చెందిన ముగ్గురు అన్నదమ్ములు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన ఆదివారం జరిగింది. నల్లచెరువు మండలం పెద్ద ఎల్లంపల్లి 205 జాతీయ రహదారిపై కారు అగివున్న వున్న కంటైనర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంతో బిటి కళాశాల విశాంత్ర అధ్యాపకులు నాగేంద్రుడు (65), జయచంద్ర (72), చలపతి (74)లు మృతి చెందారు. అన్నదమ్ములు ముగ్గురు మృతి చెందటంతో ఆ కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం జడ్డీబంగ్లా వద్ద నివాసం వున్న మునస్వామి, సావిత్రమ్మ దంపతలకు చలపతి, జయచంద్ర, నాగేంద్రుడు ముగ్గురు కుమారులు. వీరిలో జయచంద్ర జడ్డీబంగా వద్ద నివాసం వున్నాడు. ఇతనికి భార్య సౌభాగ్య, కుమార్తె, కుమారులు వున్నారు. కుమార్తె అమెరికా వుండగా, కుమారుడు కెనడాలో వున్నారు. జయచంద్ర ప్రశాంత్‌నగర్‌లో నివాసం వున్నాడు. అతనికి భార్య శారద, కుమార్తె, కుమారుడులు వున్నారు. చలపతి తిరుపతిలో నివాసం వున్నారు. ఇతనికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. ముగ్గురు అన్నదమ్ములు ఆదివారం అనంతపురంలో చిన్నాన కుమారుడు మృతి చెందటంతో అంత్యక్రియలకు హాజరుకావటానికి కారులో వెళ్లారు. అంత్యక్రియల అనంతరం తిరిగి ముగ్గురు తిరిగి మదనపల్లెకు వస్తుండగా మార్గమధ్యంలోని నల్లచెరువు వద్ద ఆగివున్న కంటైనర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఇదే కారులో వున్న వేణుగోపాల్‌కు గాయాలైయ్యాయి. విషయం తెలిసిన నల్లచెరువు పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి, మృతదేహాలను కదిరి ఆసుపత్రికి తరలించారు. విద్యారంగంలో విశేష కృషి చేసిన నాగేంద్రుడు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఒకే కుటుంబకు చెందిన అన్నదమ్ములు రోడ్డు ప్రమాదంలో మరణించటంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

### నిరుపేద కుటుంబాల పిల్లలకు

# ఉచిత వసతి గృహం

**వేంపల్లె :మే 11 ప్రభాత వార్త**

నిరుపేద కుటుంబాల పిల్లలకు చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో చైతన్య చిల్డ్రన్ హోమ్ (బాలుర వసతి గృహం)లో పిల్లలకు ఉచిత వసతి గృహం ఏర్పాటు చేసినట్లు చైతన్న మహిళా మండలి సభ్యులు కోరారు. 4వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదువుతున్న తల్లి గాని తండ్రి గాని లేని బాలలు, నిరుపేద కుటుంబాల బాలురులకు అన్ని సౌకర్యాలతో వసతి గృహం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వసతీ గృహంలో చేరే విద్యార్థులకు ఉచిత వసతి భోజన సౌకర్యంతో పాటు ప్రతిరోజు ఒక రకం టిఫిన్ సౌకర్యం కూడ ఉంటుందని చెప్పారు. సాయంత్రం పూట ఒక గంట పాటు స్పోర్ట్స్ అండ్ గేమ్స్, మినరల్ వాటర్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే స్నానమునకు వేడి నీటి సౌకర్యంతో పాటు జిలకర మసూర బియ్యంతో రుచికరమైన భోజనం కూడ ఉంటుందని తెలిపారు. అనుభవజ్ఞులైన క్వాలిఫై ఉపాధ్యాయులతో ఉదయం సాయంత్రం విద్యా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, గ్రంథాలయ సౌకర్యం, చేతిరాత మెలకువలు ఉంటాయాని చెప్పారు. వసతి గృహ పరిసరాలన్నీ 24 గంటలు సీసీ కెమెరా నిఘాలో ఉంటుందని చెప్పారు. వినోదాన్ని కలిగించేందుకు టీవీ ఎల్సిడి ప్రొజెక్టర్ కలదని చెప్పారు. విద్యార్థులకు ఆత్మ రక్షణ కోసం కరాటే శిక్షణ కూడ ఇస్తున్నట్లు చెప్పారు. వసతి గృహంలో చేరే విద్యార్థులు వేంపల్లెలోని క్రిష్టియన్ కాలనీలో ఉన్న చైతన్య మహిళా మండలి కార్యాలయంలో సంప్రదించడంతో పాటు 8886767141, 8074508115 నెంబర్లుకు ఫోన్ చేయాలని కోరారు.

# పార్టీ కార్యకర్తకు భీమా పంపిణీ

**దువ్వూరు, మే 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన తుమ్మల చిన్న మల్లికార్జున రెడ్డి కుటుంబానికి 5లక్షల రూపాయల ప్రమాద భీమా డబ్బులను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పంపిణీ చేశారు. ఆదివారం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ డబ్బులను అందజేశారు. ఈ సంధబ్బంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జున రెడ్డి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నందున ఆయనకు ప్రమాద భీమా మంజూరు అయిందని ఆ మొత్తాన్ని అందజేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏదైనా అనుకోని ప్రమాద సంఘటన జరిగితే పార్టీ సభ్యత్వం నమోదైన వారికి ప్రమాద భీమా లభిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏదైనా అనుకోని ప్రమాద సంఘటన జరిగితే పార్టీ సభ్యత్వం నమోదైన వారికి ప్రమాద భీమా లభిస్తుందన్నారు. దేవంలో ఏ రాజకీయ పార్టీలో ఇటువంటిది లేదని ఒక తెలుగుదేశం పార్టీలోనే ప్రమాద భీమా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, తుమ్మల రామకృష్ణారెడ్డి, ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# వెయ్యినూతల కోన లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకున్న భక్తులు

**పెండ్లిమర్రి, మే 11, ప్రభాతవార్త:**

మండలంలోని చిన్నదాసరిపల్లెలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. అలాగే వెయ్యి నూతల కోనకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆలయ ధర్మకర్త పిండిపాటి హరిప్రసాద్ తెలిపారు. స్వామి వారికి పూజలు, అభిషేకాలు వేద పండితులు వైభవంగా నిర్వహించారు. సోమవారం ఎద్దులకు బండలాగుడు పోటీలు, అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సీఐ చల్లని దొర, ఎస్సై మధుసూదన్‌రెడ్డి బారీ బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### మైదుకూరు అర్బన్ సీఐ కె.రమణారెడ్డి,

**మైదుకూరు, మే 11, ప్రభాతవార్త:**

పట్టణంలో శ్రీకృష్ణదేవరాయల సర్కిల్లో టూవీలర్ వాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ పలువురికి ఫైన్లు వేశారు. కార్యక్రమంలో మైనర్లు, హెల్మెట్, త్రిబుల్ రైడింగ్, అధిక స్పీడ్ తో వెళుతున్న, వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలన, వాటిపై చెక్ చేస్తూ ఫైన్ లు వేశారు అంతేకాకుండా ఏది అతిక్రమించిన కేసులు కడతామని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారిపై తోపుడు బండ్లు, వాహనాలు, షాపు బోర్డులు, ఎక్కడపడితే అక్కడ రహదారిపై పెట్టకూడదని హెచ్చరిస్తూ ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకూడదని హెచ్చరించారు. అంతేకాకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్ నుండి స్టేషన్ వరకు అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులకు జరిగే దొంగతనాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సై చిరంజీవి, ఎస్సై సుబ్బారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా తిరుపతి గంగమ్మ జాతర

**కలికిరి, మే 11, ప్రభాతవార్త:**

మండలంలోని పత్తేగడ గ్రామ పంచాయతీ తెల్లగుట్టపల్లిలోని తిరుపతి గంగమ్మ ఆలయం వద్ద ఆదివారం పౌర్ణమి వేడుకల్లో భాగంగా అమ్మవారి జాతర వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. ముందుగా ఆలయ ధర్మకర్తలు మంగమ్మ, అగస్తీశ్వర్‌ల చేతుల మీదుగా అర్చనలు, అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన మహిళలు అమ్మవారికి ధీలు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి పుష్పాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఆలయ పూజారి సుబ్రమణ్యం, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# పర్యావరణానికి మేలు చేస్తూనే..


అషితా

తక్కువ ధరకే వస్తున్నాయని కొనడం.. ఆపై బోర్ కట్టేసింది, ఇదిప్పుడు ఫ్యాషన్ కాదు అని పక్కన పెట్టేయడం. చాలామంది చినగకపోయినా దుస్తులు పక్కన పడేయడానికి ప్రధాన కారనాలు ఇవేనట! ఇలాగైతే భూమిపై బోలెడు వృథా పేరుకుంటుందిగా? ఇక డిజైనర్లు, వస్త్ర పరిశ్రమల నుంచి వచ్చే వృథి సంగతి సరే సరి! దీన్ని అరికట్టాలనుకుంది అషితా సింఘాల్. పర్యా వరణానికి మేలు చేస్తూనే రూ.కోట్లనూ సంపాదిస్తోంది.

ఉమ్మడి కుటుంబం. దీంతో అషితాకి ప్రతి వస్తువునీ జాగ్రత్తగా వాడుకోవడం చిన్నప్పటి నుంచే అలవాటైంది. ఇంట్లో చిన్నది. మురిపెంగా అన్నీ నేర్పేవారు. అలా గార్డెనింగ్ మెలకువలు నేర్చుకున్న తనకు పర్యావరణంపైనా ప్రేమ ఏర్పడింది. ఈమెది ఢిల్లీ. బీకాం ఆనర్స్ పూర్తయ్యాక పెరల్ యూనిర్సిటీ నుంచి ఫ్యాషన్ డిజైనింగ్‌లో పిజిలో చేరింది. అప్పుడే నేర్చుకునే క్రమంలో ఎంత వస్త్రం వృథా పేరిటచెత్తబుట్ట పాలవుతోందో అర్థమైంది. ఇక ఫాస్ట్ ఫ్యాషన్ఎంత చెత్తకు కారణమవుతోందో చూడా గ్రహించింది. దీనికి ఏదైనా పరిష్కారం కనుక్కోవాలి అనుకుంది. అషిత. సరిగా అప్పుడే ఆమెకు అమెరికాలోని 'లారెట్ ఇంటర్నేషనల్ యూని వర్సిటీ నెట్‌వర్క్' నిర్వహించే ఫ్యాషన్ పోటీలో పాల్గొనే అవకాశం వచ్చింది. దీనిలో ప్రపంచవ్యాప్తంగా ఫ్యాషన్ విద్యార్థులు పాల్గొంటారు. గెలిచినవారికి పెద్ద మొత్తంలో స్పాన్సర్‌షిప్‌తోపాటు వ్యాపారం నిర్వహించుకోవడానికి అవసరమైన మెంటార్‌షిప్ కూడా దొరుకుతుంది.

**ఆ తికమకలో ...** సమస్యల్లా.. ఏం చేయాలనే!

ఓ వైపు పెరుగుతున్న వృథా ఆమె బుర్రను తొలిచేస్తోంది. మరోవైపు వచ్చిన అవకాశాన్ని అందుకుని నిరూపించుకోవాల్సిన పరిస్థితి. ఆ తికమకలో ఉండగా.. పడేసే ఆ వస్త్రాల ముక్కలతోనే ఏదైనా చేస్తే అన్న ఆలోచన వచ్చింది. ఆలోచన రావడం తడవు డిజైనర్లు, నేతకారులు, వస్త్ర తయారీ సంస్థలను కలిసింది. ఏదో హాబీ కోసం చేస్తున్నావు. కొద్దిరోజుల్లో నువ్వే ఆలోచన మానుకుంటావనేవారు. కానీ తను పట్టు వదల్లేదు. నోయిడాలో చిన్న గది అద్దెకు తీసుకొని అయిదు గురు సహాయకులు, ఇద్దరు నేతకారులను నియమించుకుంది. వస్త్ర వృథాని తీసుకొచ్చి నేతకారులతో నేయించడం, ప్యాచ్‌ల్లా కుట్టించడం లాంటివి చేసిది. వాటితో దుస్తులు డిజైన్ చేసి, అంతర్జాతీయ పోటీలో రెండో స్థానంలో నిలవడమే కాదు, రూ.20 లక్షలు నగదు బహుమతినీ అందుకుంది. ఆ మొత్తంతో 2018లో 'పైవాండ్ స్టూడియో' ప్రారంభించింది.

సేకరించిన వస్త్రాన్ని రంగు, మెటీరియల్ ఆధారంగా వేరు చేస్తాం. వాటిని నేతకారులతో తిరిగి నేయిస్తాం. దాంతో వస్త్రాలు, బ్యాగులు, జాకెట్లు వగైరా రూపొందించి అమ్ముతున్నాం. విదేశీ ఫ్యాషన్ షోల్లోనూ పాల్గొన్నా. ఫ్యాషన్, ఇంటీరియల్ డిజైనర్లకు వస్త్రాలనూ అమ్ముతున్నాం. ఇప్పుడు నా దగ్గర 35 మంది పనిచేస్తున్నారు. గత ఏడాది టర్నోవర్ రూ.కోటికిపైనే! దానికంటే పర్యావరణానికి మేలు చేస్తున్నా అన్నది ఎక్కువ ఆనందాన్ని స్తోంది. 30వేల కేజిల వృథాని వస్త్రంగా మార్చాం. కొన్ని వేల లీటర్ల నీటిని ఆదా చేయగలిగా'మంటోన్న అషిత 2021లో ఫోర్బ్స్ 30 అండర్ 30, ఈ ఏడాది ఫోర్బ్స్ ఆసియా 30 అండర్ 30 జాబితాల్లో చోటునీ సంపాదించింది.



## బిజీ వేముల స్వాతి కుటుంబ సభ్యుల సహకారంతో

# అనాథ వృద్ధులకు వస్త్రాలు, అల్పాహారం, తినుబండారాలు వితరణ




**బద్వేలు అర్బన్ మే 11 ప్రభాతవార్త :**

బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో ఉండే అనాథ వృద్ధులకు జీవి సత్రం, కొత్తపల్లి గ్రామానికి చెందిన బిజి వేముల రవీంద్రారెడ్డి సతీమణి స్వాతి కుటుంబ సభ్యుల సహకారంతో పలువురికి చీరలు, లంగాలు, జాకెట్లు,పంచలు, టవాళ్ళు మరియు పండ్లు అల్పాహారము, మరియు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చల్లని మజ్జిగను టిడిపి సీనియర్ నాయకులు కుడుగుంట్ల నరసింహనాయుడు,బిజివేముల రామిరెడ్డి,పోకల సుబ్బారెడీ సతీమణి సుజాత గారి చేతుల మీదుగా పలువురికి వితరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్, జస్వంత్ వల్లం కొండు ధనలక్ష్మి తో పాటు పలువురు పాల్గొన్నారు

## దేవర కార్యక్రమంలో పాల్గొన్న భూపేష్‌రెడ్డి

**జమ్మలమడుగు, మే 11, ప్రభాతవార్త:**

మైలవరం మండలం అయ్యవారుపల్లె దేవర కార్యక్రమంలో ఆదివారం జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వృత్తి నైపుణ్యాలు నేర్పుతూ..

**అన్నం పెడితే ఆ రోజుకు వాళ్ల పొట్ట నిండుతుంది. అదే వాళ్లకు వృత్తి నైపుణ్యాలు నేర్పిస్తే.. జీవితాంతం ఆ ఆసరాతో బతుకుతారు అంటారు ఓర్నా సంస్థ వ్యవస్థాపకురాలు జుంకీ అయ్యంగార్. మహారాష్ట్రలోని నిరక్షరాస్యులైన గ్రామీణ మహిళలకు జూట్, కాంతా ఎంబ్రాయిడరీతో గృహోపకరణాలూ, యాక్సెసరీల తయారీలో శిక్షణ ఇచ్చి, అనేకమంది మహిళలను ఉపాధి బాట పట్టిస్తోందీమె.**

ఓర్నీ.. నా భావోద్వేగంలోంచి వచ్చిన ఆలోచన. రోజూ మా ఇంటి ముందు నుంచి సుందర్‌బాయి అనే మహిళ కట్టెల మోపు తలపై పెట్టుకుని వెళ్తుండేది. వెళ్తూ వెళ్తూ చిరునవ్వుతో పలకరించేది. నేను మధ్య తరగతి కుటుంబంలో పుట్టినా అదృష్టం కొద్దీ బాగా చదువుకునే అవకాశం వచ్చింది. ఆమెకు ఆ అవకాశం రాక అలా ఉండిపోయింది. అందుకే అలాంటి వారికి ఏదైనా చేయాలనుకున్నా. 57 ఏళ్ల వయసులో 2018లో 'ఓర్నా' ఎంటర్‌ప్రైజ్‌ను ప్రారంభించా. ఇది నా జీవితానికి సరికొత్త అర్థాన్ని ఇస్తుందని భావించా' అంటారు 63 ఏళ్ల జుంకీ. రాజీలేకుండా... కొత్తగా నేర్చుకున్న వాళ్లయినా సరే.. నాణ్యత, డిజూనుల్లో రాజీ పడకుండా ఓపిగ్గా నేర్పిస్తున్నారు మరి.

# ఆకట్టుకునే ప్యాంట్ ఫ్యాషన్






నెక్ ఏది పెట్టించుకోవాలి? వెనక మెడకి దోరీ బాగుంటుందా.. పాట్‌నెక్‌తో సరిపెడదామా? చేతులకేమో బెల్ స్లీవ్స్.. ఒక టాప్ కుట్టించడానికి ఎంత ఆలోచిస్తాం! ప్యాంట్ విషయానికి వచ్చేసరికి నిర్ణయం మాత్రం టైలర్‌కే వదిలేస్తా. వాళ్లు ఏది బాగుందనుకుంటే మనమై దానికే ఓటేస్తాం. సరిగా ఫిట్ అవదు, కుట్టించడం దండగ అనిపిస్తే లెగ్గింగ్‌ని జోడించేస్తాం. కానీ ప్యాంట్‌నీ ఓసారి పట్టించుకొని చూడండి. దుస్తులతోపాటు మీ అందం ఎంతగా పెరుగుతుందో మీకే అర్థమవుతుంది! అందుకు ఉదాహరణలే ఇవన్నీ. లేస్ ప్యాటర్న్, లిలాక్ నెట్, ఎంబ్రాయిడరీ, స్కాలోప్డ్, కశ్మీరీ క్రాస్డ్ స్టిచ్, లేయర్డ్ స్టిచ్. ప్రయత్నించాలే కానీ ఆకట్టుకునే సొగసులెన్నో! చేయాల్సిందల్లా కుర్తీ భారీతనాన్ని కొద్దిగా ప్యాంటుకీ అద్దడమే. సీక్వెన్స్, ముత్యాలు, రూబీలు, చమ్కీ అందాలను అక్కడక్కడా అద్దినా లుక్ ఇట్టే మారిపోతుంది. సాదా టాప్‌నీ స్టైలిష్‌గా మార్చేస్తుంది. కాబట్టి, పాత తరహా బాటమ్‌వేర్‌కి టాటా చెప్పేసి..

ఈ ఆధునిక అందాలకు హలో చెప్పండి! ఈ ప్యాంట్ ఫ్యాషన్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి మీరూ సిద్ధమేనా మరి?









## ఆరు రకాలు ఒకే చెట్టుకు !

జామచెట్టుకు జామ, సపోటా చెట్టుకు సపోటాలే కాస్తాయి. ఈ చిట్టి చెట్టుకు అయితే పండు ఇంకొకటి రాదు కానీ.. ఒక చెట్టుకు ఆరు రకాల పండ్లు వస్తే ఇదేం ఫాంటసీ సినిమానా అనుకుంటున్నారా? అలాంటివి నిజం చేసి చూపిస్తున్నారు శాస్త్రవేత్తలు. ఆస్ట్రేలియాలో ఎక్కువ



అంట్లు కట్టడం (మల్టీ గ్రాఫ్టెడ్) అనే పద్ధతిలో ఒక చెట్టుకు ఆరు రకాల పండ్లు వచ్చేలా అభివృద్ధి చేశారు. వీటిని ఫ్రూట్ సలాడ్ ట్రీస్' అంటారు. గమ్మత్తేమిటంటే ఒకే చెట్టుకు కాసినప్పటికీ ఆయా పండ్లు.. రంగు,రూపం, రుచి, వాసన.. ఎందులోనూ సహజత్వాన్ని కోల్పోవు. వీటని నేల మీదే కాదు కుండీల్లోనూ పెంచవచ్చు.

### చెలి చిట్కా

ఉత్తరేణి సమూల భస్మమును నూనెతో కలిపి చెవిలో పోసిన చెవినొప్పి తగ్గును.

# ఉద్వేగ లోపాలు సరిదిద్దాలి!


ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** మన సమాజంలో ఆడ బిడ్డలపై అఘాయిత్యాలు పెరిగి పోతున్నాయి. ఇటీవల గుంటూరు జిల్లాలో ఒకే రోజు రెండు దురదృష్ట సంఘటనలు చోటు చేసుకున్నాయి. అలాగే ఏలూరు జిల్లాలో ఒక లైంగిక దాడి జరిగింది. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలానికి చెందిన 13 ఏళ్ళ దళిత బాలికను అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పంట పొలాల్లోకి తీసుకెళ్ళి అత్యాచారం చేశాడు. ఫిరంగిపురం మండలంలో 17 ఏళ్ళ బాలిక యువకుడి వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నది. కొన్నాళ్ళ క్రితం ఆమెకు బంధువుల అబ్బాయితో పరిచయం అయ్యింది. అప్పటి నుంచి అతను ఆమెను ప్రేమపేరుతో వేధిస్తున్నాడు. ఇటీవల ఆమె తన బంధువు లతో కలిసి ఫిరంగిపురం తిరునాళ్ళకు వెళ్లింది. ఆ సమయంలో ఆ యువకుడు తన మిత్రులతో కలిసి వెళ్ళి ఆమెనుగూర్చి అసభ్యంగా మాట్లాడాడు. దీనితో ఆమె తండ్రి ఆ యువకుడిని మందలించాడు. ఆ యువకుడు మిత్రులను వెంట బెట్టుకుని ఆ గ్రామానికి వెళ్ళి బాలిక తండ్రిపై దాడి చేశాడు. దీనితో మనస్తాపానికి గురైన ఆమె పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది. దీనిపై పోలీసులు కేసుపెట్టడంతో ఆ యువకుడు అర్ధరాత్రి ఎలుకల మందుతాగి ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. అయితే తల్లిదండ్రులు సకాలంలో గురించి చేర్పించడంతో చావు తప్పి చికిత్స పొందాడు. ఏలూరు జిల్లా బొర్రంపాలేనికి చెందిన 16 ఏళ్ళ బాలిక ఇంటర్ చదువుతోంది. ఈ నెల ఆరున ఆమెను ప్రేమిస్తున్న యువకుడు మరో ముగ్గురితో కలిసి కిడ్నాప్ చేసి ఓ హోటల్ గదిలో బంధించి లైంగికదాడి చేశారు. ఆమె హైస్కూలో చదువుతున్న సమయంలోనే 20 ఏళ్ళ యువకుడు ప్రేమపేరుతో వెంటపడి వేధించేవాడు. దీంతో తల్లిదండ్రులు ఆమెను హాస్టల్లో పెట్టి చదివిస్తున్నారు. అయితే ఇంటికి వచ్చిన యువతిని ఏమార్చి కిడ్నాప్‌చేసి దారుణానికి పాల్పడ్డారు. ఇలాంటి సంఘటను తెలిసినప్పుడు ఆడపిల్లల తల్లిదండ్రులకు భయం వేస్తుంది. మానసిక ఆందోళనకు గురికాక తప్పదు. ఈ తరహా నేరాలకు కారణాలు, పరిష్కారమార్గాలపై అవగాహన కల్పించండి. సామాజిక బాధ్యతగా ఈ ప్రశ్న అడిగాను.

**- ఒక సోదరి, తిరుపతి.**



**జవాబు :** అమ్మా మీ ఆవేధన అర్థమయ్యింది. సమాజంలో పెరిగి పోతున్న అత్యాచారాలను పలుకోణాలలో పరిశీలించ వలసి వుంది. మొదటిది ఉద్వేగ లోపాలు లేదా లైంగిక ప్రకోపాలు. సహజంగా బాల బాలికలు, యువకులలో ఒకరిపట్ల ఒకరికి ఆకర్షణ కలుగుతుంటుంది. దీనికి హార్మోన్లు మూలం అయితే సామాజిక విలువలు, సంస్కారాలు, ఆచార వ్యవహా రాలు, కట్టు బాట్లు ఇతర అంశాలు ఆకర్షణలను కట్టడి చేస్తుంటాయి. అయితే కొందరిలో ఆకర్షణ తీవ్ర రూపం దాల్చి వ్యామోహంగా పరిణమిస్తుంది. కోర్కె, తపన పగ, ప్రతీకారానికి దారితీస్తాయి. వివేకం కోల్పోయి అత్యాచారాలకు పాల్పడు తుంటారు. దీనికి కూడ శరీరంలో ఉత్పత్తి అయ్యే కొన్ని హార్మోన్స కారణం. వాటి ఉతనపత్తి ఎక్కువ అయిన ప్పుడు, వివేకం కోల్పోయి వికృతంగా ప్రవర్తిస్తారు. కొన్ని సందర్భాలలో శృంగార పరమైన లేదా లైంగిక రుగ్మతలు ప్రేరకాలుగా పనిచేస్తాయి. కొన్ని సందర్భాలలో అబ్బాయిల తోపాటు అమ్మాయిలది కూడ తప్పు ఉంటుంది. కుటుంబ నేపథ్యం, పరిసరాల ప్రభావం, ఆధునిక సాంకేతికత కూడ ఇందుకు కారణంగా పరిణిమించే అవకా శాలు ఉన్నాయి. కాబట్టి బాల్యం, యవ్వనంలో ఉన్న పిల్లల ప్రవర్తనను తల్లితండ్రులు గమనించాలి. ఉద్వేగ లోపాలను సరిదిద్దాలి. అవసరం అయితే సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ చేయించాలి. సమాజం విద్యాసంస్థలలోని కొన్ని పరిస్థితులు నేరాలకు దారితసేలా చేస్తాయి. కాబట్టి బాల బాలికలు, యువతీయువకులకు జీవిత లోక్ష్యాలపట్ల అవగాహన కల్పించాలి. తాత్కాలిక వ్యామోహాలకు గురి కాకుండా, సంస్కారాలు పెంచాలి. పోలీసు వ్యవస్థ కూడ కొంత కఠినంగా వ్యవహరించాలి. న్యాయస్థానాలలో సత్వర విచారణ జరిగి శిక్షలు పడాలి. అప్పుడు భయం కలిగి తప్పు చేయడం మానేస్తారు.

వ్యథ

## నల్ల కారం



**కావలసినవి** : ధనియాలు: కప్పు, మినపప్పు:3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు:3 టేబుల్ స్పూన్లు, ఎండుమిర్చి: 20, కరివేపాకు: 2 రెబ్బలు, చింతపండు: నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు: ఆరు, నూనె:2 టీస్పూన్లు, ఉప్పు : రుచికి సరిపడా .

**తయారు చేసే విధానం :** 1.బాణలిలో నూనె వేసి కాగాక ధనియాలు వేసి వేయించి తీసి చల్లారనివ్వాలి. 2. బాణలిలో సెనగపప్పు, మినపప్పు వేసి వేగనివ్వాలి. తరవాత ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించి తీయాలి. తరవాత చింతపండు, వెల్లుల్లి కూడా వేసి ఓ నిమిషం వేయించి తీయాలి. చల్లారిన తరవాత ఇప్పుడు అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేసి తీయాలి.

## పుదీనా కారం పొడి ..



**కావసినవి:** పుదీనా : రెండు కట్టలు (పెద్దవి), నూనె: టీస్పూను, మినపప్పు:3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు:పావుకప్పు, ఎండుమిర్చి: నాలుగు, ఇంగువ: చిటికెడు, చింతపండు: కొద్దిగా, మిరియాలు: అరటీస్పూను, జీలకర్ర: టీస్పూను, ఉప్పు: రుచికి సరిపడా.

**తయారు చేసే విధానం :** 1. బాణలిలో నూనె వేసి కాగాక మినపప్పు, సెనగపప్పు, ఎండుమిర్చి ఇంగువ, చింతపండు వేసి వేయించాలి. తరవాత జీలకర్ర కూడా వేఇస వేగనివ్వాలి. ఇప్పుడు చల్లారిన తరవాత అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేయాలి.

# కాలదర్పదమనాయ నమః

**అత్యంత అపూర్వమైన,** అద్భుతమైన, అసంభావ్యంగా కనిపించే కొన్ని విఫమాలరె మహనీయులు చేసిచూపుతారు. అలా చేసి చూపటం తమ మహత్తును ఆకాశమంత ఎత్తుకు ఎదిగించాలని కాదు. మహనీయులందరూ భగవానుని ప్రతినిధులవలె ప్రవర్తిస్తుంటారు. ఈ రోజు ఎండ మల మల మార్చివేస్తున్నది పూరీలో. యుక్తేశ్వర్‌గారు ఒక ఊరేగింపు జరపాలని నిశ్చయించుకున్నారు. పథకం కూడా తయారు చేశారు. శిష్యులను, సందర్శకులను పూరీ సముద్రం ఒడ్డు వెంట నిర్ణీత ప్రదేశానికి నడిపించాలి. దీనిని ఆయన శిష్యుడైన యోగానంద వింటున్నాడు. ఇందులో ఒక విషయం ఏమిటంటే చెప్పులు లేకుండా అంత దూరము నడవాలి. యోగానందుడు 'గురూజీ, కాళ్లకు చెప్పులు లేకుండా నిప్పులా కాలుతున్న ఈ ఇసుకలో ఎలా నడిపించమంటారు? అని చనువుగా అడిగాడు. యోగానంద అంటే యుక్తేశ్వరులకు అభిమాన శిష్యుడు. మీరంతా సుఖంగా నడుస్తారు అన్నారు గురువుగారు. ఇక అందరూ బయలుదేరారు, నిప్పులు చెరిగే ఎండలో, మండిపోతున్న ఇసుకలో. అలా అందరూ ఆశ్రమం నుండి బయటకు వచ్చారో లేదో, ఆకాశమంతా మేఘములతో నిండిపోతూ వచ్చింది. నగర వీధుల్ని చల్లబరుస్తూ సన్నని వానజల్లు కురిసింది. సేద తీర్చినట్లు అతి సన్నని జల్లులు పడుతున్నాయి. ఊరేగింపు ముగిసింది. అందరూ ఆశ్రమానికి వచ్చారు. అదే క్షణం నుండి తీవ్రమైన ఎండ మబ్బులు ఎక్కడికి పోయాయో?


ఆధ్యాత్మికం



**ఇక షిరిడీలో..** ఒక వేసవి కాలంలో ఒక మధ్యాహ్నం పూట జరిగిన సంఘటన. అది ద్వారకామాయి. సాయి బాబాతోపాటు మరి కొందరు భక్తులు ఉన్నారు. ఎండ మండిపోతోంది. ధుని నుండి వేడి గాలి వీస్తోంది. బయట ఎండకు, లోపల ధుని సెగకు తట్టుకోక కొందరు ఇళ్లకు వెళ్లిపోయారు. ఇంకా కొందరు మాత్రమే ఉన్నారక్కడ. వారితో సాయి 'మీరు వెళ్లి ధుని దగ్గర కూర్చోండి అన్నారు. ధునికి దూరంగా కూడా కూర్చోలేక కొందరు వెళ్లిపోతే మిగిలిన వారితో సాయి అలా పలకటం ఆశ్చర్య మనిపించింది. సాయి మాటను శిరసావహించి ధుని దగ్గర కూర్చున్నారు. మసీదులోని వాతావరణము. చల్లని వాయువులు వీచసాగాయి వారికి. తనకేమీ పట్టనట్టు, కేవలం సాక్షీభూతుడనన్నట్లు కూర్చున్నారు. అందరూ అప్పుడు ఆ కాలదర్పదమనునికి నమస్కరించారు.

**- యం.పి.సాయినాథ్**

## తల్లికి వందనం పిల్లలకు ఆశీర్వాదం



తల్లుల నుంచి పిల్లలు ఆశీర్వాదం తీసుకుంటున్న దృశ్యం.

**పుల్లంపేట మే 11 ప్రభాతవార్త**

పుల్లంపేట మండలం దలవాయి పల్లె గ్రామపంచాయతీలోని కేతరాజు పల్లె అంగన్వాడి సెంటర్‌లో ఆదివారం మదర్స్ డే సందర్భంగా తల్లికి వందనం పిల్లలకు ఆశీర్వాదం అనే కార్యక్రమాన్ని ఆ అంగన్వాడీ సెంటర్ కార్యకర్త స రోజ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యకర్త సరోజ తన సెంటర్ పరిధిలోని పిల్లలను తల్లులను సెంటర్కు పిలిచి తమ తల్లుల కాళ్లకు పిల్లలను నమ స్కారం చేయించి వారి ఆశీర్వాదములను పిల్లలకు అందే విధంగా చేయడం జరిగింది. అ ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మదర్స్ డే గురించి కార్యకర్త సరోజ తల్లులకు పిల్లలకు తెలియజేయడం జరిగింది. స్వీట్లు పం చిపెట్టి సమావేశాన్ని ముగించారు.

## పాత పింఛను అమలు చేయాలి

**ప్రొద్దుటూరు అర్బన్, మే 11 ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులందరికీ కేంద్ర ప్రభుత్వం జా రీ చేసినటువంటి మెమో 57 ప్రకారం పాతపింఛను పథకాన్ని అమలు చేయా లని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సే వా కేంద్రంలో ఆదివారం కడప జిల్లాకు చెందిన 2003 డిఎస్సీ ఉపాధ్యాయు లు పాత పింఛను పథకం అమలు కావడం లేదనే సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నాటికి వెలువడిన ఉద్యోగ నోటిఫికేషన్లో ఎంపికైన ఉద్యోగులం దరూ పాత పింఛను పథకం పరిధిలోకి వస్తారంటూ కేంద్ర ప్రభుత్వం మెమో 57ను విడుదల చేసిందని, అయితే దేశంలోని 15 రాష్ట్రాలు దీన్ని అమలు చే యగా మన రాష్ట్రంలో మాత్రం అమలు చేయలేదన్నారు. దీని కారణంగా ఆ ఉద్యోగులందరూ సిపిఎస్ పరిధిలోకి వచ్చారన్నారు. కావున వారిని పాతపిం ఛను పథకం పరిధిలోకి తీసుకురావడంతోపాటు, ఇప్పటివరకు ఉన్న సిపిఎస్ ఉద్యోగులందరికీ పాత పింఛను పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోరం కన్వీనర్లు కావేటి ఉదయ్ భా స్కర్, వీర ప్రతాప్, కురుకూటి సుధాకర్, నియోజకవర్గ బాధ్యులు వాసవి, చాంద్ బాషా, రామిరెడ్డి, రిజ్వాన్, శ్రీనివాసులు రెడ్డి, పుల్లయ్య, జోజప్ప, సం జీవరాయుడు, రమణయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి



**మదనపల్లెక్రైమ్, మే 11 ప్రభాతవార్త.**

విద్యార్థులు చిన్నతనం నుంచే వినయం, విధేయత, క్రమశిక్షణ వంటి ఉత్త మ లక్షణాలను పెంపొందించుకోవాలని సెంట్రల్ సిల్క్ బోర్డు మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సి.దీపా సూచించారు. పట్టణంలోని ప్ర ధాన శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులకు ఆదివారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపా మాట్లా డుతూ విద్యార్థులు బాల్యం నుండే పెద్దల పట్ల గౌరవం కలిగి ఉండాలని, స మాజంలో ఎలా మెలగాలో తెలుసుకోవాలన్నారు. మన ప్రవర్తన మన భవిష్య త్తును నిర్దేశిస్తుందని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులు తమకు లభించిన అవ కాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదే శాల మేరకు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి వేసవి శిక్షణ తరగ తులను ఎంతో చక్కగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రముఖ మోటివేష న్ స్పీకర్ రామ్మూర్తి మాట్లాడుతూ జ్ఞానాన్ని పంచుకోవడం వల్ల అది మరింత పెరుగుతుందన్నారు. విద్యార్థులు తరచూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలను చదవటం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగి విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్లకు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు వెళ్లడం ద్వారా పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం ఎంతో మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం గ్రం థాలయాల ద్వారా ఉచిత విజ్ఞాన తరగతులను నిర్వహిస్తోందని, అనుభవ జ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇస్తున్నారన్నారు. కావున విద్యార్థులు వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి డాక్టర్ సి.దీపాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రెడ్డెప్ప, మదన్, గ్రంథాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మదనపల్లిలో రక్తదాన శిబిరం




**మదనపల్లి మే 11 ప్రభాతవార్త**

తలసేమియా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా హెల్పింగ్ మైండ్స్ ఆధ్వ ర్యంలో స్థానిక మదనపల్లి మెట్రో కాంప్లెక్స్ వద్ద రక్తదాన శిబిరం నిర్వహిం చారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూ బా సిద్దిక్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో ఎంతో మంది చిన్నారులు రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని తలసేమియా గురించి అవగాహన చేస్తూనే తలసీమియా చిన్నారుల కోసం ఈ రక్తదానం శిబిరం నిర్వహించామని ఆపరేషన్ సింధూర్‌లో అమరులైన దేశ సైనికులకు రక్తదాన శిబిరంతో సంఘీ భావం తెలిపినట్లు పేర్కొన్నారు.గత 12 ఏళ్ల నుండి వేలాదిమందిచే రక్తదానం చేపించి భవిష్యత్తులో కూడా మరింత మంది చే రక్తదానం ఆవశ్యకత తెలిసేలా తమ సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు కార్యక్రమంలో మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ బాలచంద్ర నాయుడు,రక్తనిధి సిబ్బంది కృష్ణ, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు పురుషోత్తం, దినకర్, కిరణ్, చైతు సాంబ, రెడ్డి, చరణ్ ,దేవ రష్మిక, సమీర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ గుండెపోటుతో మృతి

**కమలాపురం మే 11 ప్రభాత వార్త**



మండల పరిధిలో పందిళ్లపల్లె గ్రామ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు (56) గుండె పోటుతో మృతి చెందారు. ఆదివారం మధ్యాహ్నం ఉన్నట్టుండి గుండెనొప్పి రావడంతో అది గమనించిన కుటుంబీకులు చికిత్సల నిమిత్తం కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న ఉపాధి ఏపీవో పార్థసారధి, సిబ్బంది మృతదేహాన్ని పరిశీలించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమారుడు ఉన్నారు.

## కార్పొరేట్ లాభాల కోసమే 4 లేబర్ కోడ్లు: ఏఐటీయూసీ విమర్శ



**మదనపల్లె, మే 11 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్పొరేట్ సంస్థల లాభా ల కోసమేనని ఏఐటీయూసీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. కార్మిక వ్యతి రేకమైన ఈ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేత నం రూ. 35 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మే 20న జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్య వసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప, సీపీఐ మదనపల్లి ని యోజకవర్గ కార్యదర్శి మురళి పిలుపునిచ్చారు. సమ్మెను విజయవంతం చేయా లని కోరుతూ ఆదివారం మదనపల్లి పట్టణంలోని టమోటా మార్కెట్ యార్డు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులతో పోరాడి కార్మిక వర్గం సాధించు కున్న చట్టాలను మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు బానిసలుగా మార్చేందుకు నా లుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని ఆరోపించారు. ఈ లేబర్ కోడ్‌ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరుగుతాయని, కార్మికులు హక్కులు లేని బానిసలుగా మారతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత వచ్చిన కార్మిక చట్టాలు ఎవరి దయాదాక్షిణ్యాల వల్ల రాలేదని, వేలాది మంది కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితమని వారు గుర్తు చేశారు. మూడు నల్ల చట్టా లతో రైతులను, నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులను కార్పొరేట్లకు దోచిపె ట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద పరిస్థితులను మోడీ ప్రభుత్వం తన మతోన్మాద ఎజెండాను అమలు చేయడానికి, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరచడానికి ఉపయోగించుకుంటోందని వారు విమర్శించారు. ఇటువంటి కార్మి క, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను సమ్మెల ద్వారా అడ్డుకోవాలని కార్మిక వర్గానికి వారు పిలుపునిచ్చారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ ఉద్యో గులతో పాటు ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, అసంఘటిత కార్మి కులు కూడా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్, పట్టణ కార్యదర్శి తిరుమల, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డప్ప, నాయకులు నాగరాజు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన రక్తదాన శిబిరం



**మదనపల్లెక్రైమ్, మే 11 ప్రభాతవార్త.**

వెల్ విషర్స్, ఫ్రెండ్స్ 2సపోర్ట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మాతృమూ ర్తుల దినోత్సవం సందర్భంగా మదనపల్లె ప్రభుత్వ రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 38 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్.ఐ. రమాదేవి రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం ఎదురు చూ స్తున్న వారికి సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఫ్రెండ్స్ 2సపోర్ట్ వెబ్‌సైట్ మరియు మొబైల్ యాప్ దేశవ్యా ప్తంగా ఉన్న రక్తదాతల సమాచారాన్ని అందిస్తుందని, రక్తం అవసరమైన వారు లేదా రక్తదానం చేయాలనుకునే వారు ఈ వేదికపై తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. శిబిరంలో పాల్గొన్న స్వచ్ఛంద రక్తదాతలంద రికీ నిర్వాహకులు బహుమతులు అందజేసి అభినందించారు. "వెల్ విషర్స్" నిర్వహకులు గిరీష్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ, నవ్య, రెడ్డి శేషు, భాను ప్రకాష్, లక్ష్మీపతి, మురళీకృష్ణ, వంశీకృష్ణ మరియు ప్రభుత్వ రక్తనిధి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచారాలు ఉండేది మంచి పనులు చేయడానికే

**ప్రొద్దుటూరు అర్బన్, మే 11, ప్రభాతవార్త :**



ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పి టల్ నందు కోలా రామసుబ్బమ్మ అ నే వృద్ధురాలు అనారోగ్యం చేత మ రణించగా అంతిమ సంస్కరణలు చే యడానికి బంధువులు ఎవరు ముం దుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మేవహెల్ప్యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసి డెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటు వంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్ మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,అహమద్ హుస్సేన్,ట్రెజరర్ భార్గవ్ సాయి, నరసింహ,భార్గవ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుని కలిసిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు

**పీలేరు మే 11 ప్రభాతవార్త:**



జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ను సత్కరిస్తున్న నాయకులు

జాతీయ ఎస్సీ క మిషన్ సభ్యులు వడ్డేప ల్లి రామచందర్ ను బా స్ రాష్ట్రఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా వి జిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల కుంట శ్రీనివాసులు, చి త్తూరు జిల్లా డివిఎంసి సభ్యులు వి. రాజ్ కు మార్ మర్యాదపూర్వ కంగా కలిశారు. ఆదివా రం కాణిపాకం వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుని వారు కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు. అ నంతరం వారు పీలేరులో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, ముఖ్యంగా అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ కేసుల స్థితిగతులపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రా మచందర్ తో చర్చించామన్నారు. ఈ రెండు జిల్లాల్లో నమోదైన 41 అట్రాసిటీ కేసుల్లో నోటీసుల విషయంలోనూ సంపూర్ణంగా చర్చించి, నిందితులను అరెస్టు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణలో చోటు చేసుకుంటున్న జాప్యం, బాధితులకు అందాల్సిన పరిహారం విషయంలో జరుగుతున్న లోపాలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలియజేశారు. అందుకు జాతీయ ఎస్సీ కమిషన్ స భ్యులు సానుకూలంగా స్పందిస్తూ వచ్చే నెలలో రాయలసీమ జిల్లాల్లో పర్య టించి, అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వానికి తగిన వివరాలను అందిస్తూ, ఎస్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేస్తానని చెప్పినట్లు తెలిపారు.

## లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు

**లక్కిరెడ్డిపల్లె, మే 11, ప్రభాతవార్త :**



మండలంలోని రాయచోటి వేంపల్లి మార్గమ ధ్యంలో ని మర్రి చెట్టు వద్ద వల సిన శ్రీశైల లక్ష్మీ నరసింహ స్వామి వారి జ యంతి సందర్భంగా నిర్వహించిన కళ్యాణోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయ కులు, మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి కుమారుడు, టిడిపి నాయకులు మండిపల్లి రాహుల్ రెడ్డి, క స్తూర్ రాజుగారిపల్లి మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు బత్తిన దేవేంద్రారెడ్డి, మండల టిడిపి యువ నాయకులు యాగంటి సుధీర్ కుమార్, టిడిపి యూత్ నాయకులు వీరబల్లి సురేందర్ రాజు (దిన్నెపాడు), మద్దిరేవుల రాఘవరెడ్డి లు పాల్గొని స్వామివారినీ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ప్ర ముఖులు వారికి పూలమాలలు వేసి, దుశాల వాళ్ళతో సత్కరించారు. అనంత రం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

### విద్యారంగ సమస్యలపై

## పోరాటం జయప్రదం చేయండి

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ పిలుపు

**బద్వేల్ అర్బన్ మే 11 ప్రభాతవార్త :**



పాఠశాలల పునః వ్యవస్థీకరణ, బదిలీలు, ప్ర మోషన్లకు సంబంధించిన సమస్యల పరిష్కారమై పాఠశాల విద్యాశాఖ అనుసరిస్తున్న వైఖరికి నిరస నగా రేపు మే 12 న కడపలోని జిల్లా విద్యాశాఖా ధికారి కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకు మార్ తెలియజేశారు.విద్యా రంగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో ప్రతివారం విద్యాశాఖ అధికారులు సమావేశమై చర్చిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల్లో ఆం దోళన కలిగిస్తున్న ప్రధాన సమస్యలపై విద్యాశాఖాధికారులు మాత్రం స్పందిం చకుండా, ఏకపక్షంగా చేపడుతున్న చర్యల వల్ల విద్యారంగం నష్టపోతుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం 3,4,5 తరగతుల విలీనం, జిఓ 117 పేరుతో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలు చేపట్టిందని, ఉపాధ్యాయుల సంఖ్య తగ్గించి పనిభారం పెంచిందని, ఫలితంగా 10 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయారని ఆరోపిం చారు. జిఓ 117 రద్దు చేస్తామని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామ ని చెప్పిన కూటమి ప్రభుత్వం, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వ బాటలోనే ప్ర యాణించడం విచారకరమన్నారు. క్రొత్తగా 779 హైస్కూల్సు అప్గ్రేడ్ చే యడం, 9652 మోడల్ ప్రైమరీ స్కూల్సు ఏర్పాటు చేయడం హర్షణీయమే అయినప్పటికీ హైస్కూల్సులో 54 మంది విద్యార్థులు ఉంటేనే 2వ పోస్టు కేటాయిస్తామనే వైఖరి తీసుకోవడం వల్ల ఉన్నత పాఠశాలల్లో వేలాది పోస్టులు ముఖ్యంగా గణితం, ఇంగ్లీషు స్కూలు అసిస్టెంట్ పోస్టులు సర్ ప్లస్ అవుతు న్నాయన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్సుకు ప్రాధాన్యమిస్తూ ఫౌండేషన్ స్కూ ల్సు, బేసిక్ ప్రైమరీ స్కూల్సును నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ వైఖరి విద్యారంగానికి తీవ్ర నష్టం చేకూరుస్తుందని పేర్కొన్నారు. ఉన్నత పాఠ శాలల్లో 46 మంది విద్యార్థులు ఉంటే 2వ సెక్షన్ ఏర్పాటు చేయాలని, ఫౌం డేషన్, బేసిక్ ప్రైమరీ స్కూల్సులో 1:20 ప్రకారం ఉపాధ్యాయులను కేటా యించాలని, ఏప్రిల్ నాటి రోల్ ఆధారంగా పోస్టుల కేటాయింపు చెయ్యాలని, స్కూలు అసిస్టెంట్లను యుపి, హైస్కూల్సులోనే వినియోగించాలని ఆయన డి మాండ్ చేశారు. అలాగే బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా 2021 తర్వాత రెండుసార్లు రేషనలైజేషన్ కు గురైన టీచర్లకు అదనపు పాయింట్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కంచని పక్షంలో మే 15వ తేదీన వేలాదిమంది ఉపాధ్యా యులతో విజయవాడలోని విద్యాభవన్ ముట్టడించడం జరుగుతుందని హెచ్చ రించారు.ఈ పరిస్థితి తలెత్తకుండా విద్యాశాఖమంత్రి, ఉన్నతాధికారులు జో క్యం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**రామసముద్రం, మే 11ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో 2004, 05 సంవత్స రంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్య నేర్పిన ఉపాధ్యాయులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఒకరినొకరు ఆత్మీ యంగా పలకరించుకొని వారి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఉ పాధ్యాయులు మాట్లాడుతూ మీకు విద్యాబుద్ధులు నేర్పిన మీరు ఎంతో మంది ఇప్పుడు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని చాలా ఆనందంగా ఉందన్నారు. మీకు విద్యా బుద్ధులు నేర్పిన మాకు ఇన్ని సంవత్సరాలు గుర్తు పెట్టు కుని మాకు సత్కారం చేయడం చాలా సంతోషం గా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### పాఠశాల విద్యాశాఖ అధికారిపై

## విచారణ జరిపించాలి

### పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న

**ఎడ్యుకేషన్ మే 11, ప్రభాతవార్త :**

పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి బాధ్యతలు చేపట్టినప్పుడు నుండి అవినీతి పాల్పడ్డారని విచారణ జరిపించాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం కడప నగరంలో పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడు తూ ప్రధానంగా కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలో నూతన అనుమతులు మరి యు రెన్యువల్ విషయంలో కనీస సౌకర్యాలు లేకపోయినప్పటికీ నిబంధనలు పాటించకుండా లక్షలాది రూపాయలు యాజమాన్యాల దగ్గర తీసుకొని అను మతులు ఇచ్చారు. మార్చిలో జరిగిన రాయలసీమ పరిధిలో 8 జిల్లాల డీఈ వోల నుండి పదవ తరగతి 10 మరియు ఇంటర్ ఓపెన్ పరీక్షలలో అక్రమా లకు పాల్పడిన వాళ్ల దగ్గర నుండి మామూలు తీసుకుంటూ మాస్ కాపీయింగ్ జరిపించారు. అలాగే రాయలసీమ జోన్ పరిధిలో వివిధ రకాల కారణంగా టీ చర్లు సస్పెండ్ అయినచోట్ల మళ్లి తిరిగి పోస్టింగ్ తీసుకునేందుకు లక్షలాది రూ పాయలు తీసుకున్నట్లు ఆరోపణలు కూడా వున్నాయి. కావున ఆర్జెడి శామ్యూల్ బాధ్యతలు చేపట్టినప్పుడు నుండి అధికారికంగా ఏ ఒక్క కార్పొరేట్ ప్రైవేట్ పా ఠశాలను అధికారికంగా తనిఖీ చేసిన సందర్భం లేదన్నారు. ప్రభుత్వ పాఠశా లలను కాపాడే స్థితిలో ప్రస్తుత ఆర్జెడి శ్యామల్ లేరని మండిపడ్డారు.ఈ కార్య క్రమంలో పిడియస్‌యు జిల్లా నాయకులు మహేష్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొ న్నారు.



## రహదారి నిర్మాణంలో కార్మికుడు మృతి

**మైదుకూరు, మే 11, ప్రభాతవార్త:**



కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ లో ప్రొద్దు టూరు రోడ్డు మరియు బ ద్వేల్ రోడ్డు బైపాస్ హైవే నిర్మాణంలో కార్మికుడు మృతి చెందాడు. పట్టణ బ ద్వేల్ రోడ్డు శివపురం రో డ్డు హైవే బ్రిడ్జి దగ్గర రోడ్డు నిర్మాణంలో కాంక్రీట్ మి క్సింగ్ వాహనం పనుల నిమిత్తం వర్క్ జరుగుతుండగా సైడు రహదారి ప్రక్క న సైడ్ కాలువకు నిర్మించిన కాంక్రీట్ పైకి వాహనం వెళ్లడంతో ప్రక్కన ఏదీ సపోర్టు లేక పక్కకు పడి పోవడంతో పనుల నిమిత్తం కార్మికుడు వాహనం కిం దపడి అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న పోలీసులు అక్క డికెళ్ళి వాహనాన్ని పైకి లైపే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందడంతో అర్బన్ ఎస్పై సుబ్బారావు విచారణ చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**రామసముద్రం మే 11ప్రభాతవార్త**

మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక ఏ ఎస్సై హిమాచలపతి తెలిపారు. ఏ ఎస్సై వివరాల మేరకు మండలం లోని అరికల గ్రామ పంచాయతీ గౌని వారి పల్లెకు చెందిన ఎం. కృష్ణారెడ్డి కు మారుడు శ్రీనివాసులు 43 ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం రామసముద్రం వెళ్లి తిరిగి స్వంత గ్రామానికి వస్తుండగా కేసీ పల్లె దగ్గర వా హనం అదుపు తప్పి రోడ్డుపై పడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఏ ఎస్సై, పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్సై తెలిపారు.

## రేషన్ బియ్యం స్వాధీనం

**పీలేరు మే 11 ప్రభాతవార్త:**



స్వాధీనం చేసుకున్న పోలీసులు

వైకాపా నాయకుడి ఇంట్లో భారీగా డంప్ చేసిన రేషన్ బియ్యం స్వాధీనం చేసకున్న సంఘటన ఆదివారం పీలేరు లో చోటు చేసుకుంది. పీలేరు పట్టణం కామాటంపల్లె బాలాజీ పాలశీలత కేం ద్రం ఎదురుగా నివాసముంటున్న దేవేం ద్ర ప్రభుత్వ ఉచితంగా ప్రజలకు పంపి ణీ చేస్తున్న చౌక దుకాణం బియ్యాన్ని కొనుగోలు చేస్తుంటారు. ఇలా సేకరించిన ఈ బియ్యాన్ని తన ఇంట్లో డంప్ చేస్తా డు. కొన్ని రోజుల తర్వాత డంప్ చేసిన బియ్యాన్ని పాలీస్ పట్టించి అధిక ధర లకు ప్రజలకు అంటగడుతూ సొమ్ము చేసుకుంటూ వస్తున్నాడు. ఇదే అంశాన్ని పీలేరు పోలీసులు పసిగట్టారు.. ఆదివారం బియ్యం డంప్ చేసిన ఇంటికి చేరు కున్న పోలీసులు భారీ స్థాయిలో రేషన్ బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకు న్నారు. ఇక్కడ మొత్తం 10 టన్నుల రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తిం చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పీలేరు సీఐ యు గంధర్ వివరించారు. ఇదే తరహాలో గత కొన్నేళ్లుగా దందా సాగిస్తూ పలు మా ర్లు పోలీసులకు పట్టుబడ్డారు.

## మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

**పోరుమామిళ్ల రూరల్, మే11 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2025, 2026 ఆర్థిక సంవత్సరానికి మండలంలోని మైనారిటీస్ లబ్ధిదారులకు (ముస్లింలు, బౌ ద్ధులు, జైనులు, సిక్కులు మరియు పార్శికులు) రాయితీ రుణాలకు ఈ నెల 25 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి సోమవా రం ఒక ప్రకటనలో తెలిపారు. రుణాలు నాలుగు స్లాబ్ లో ఇవ్వడం జరుగు తుందన్నారు. మొదటి స్లాబ్ క్రింద కిరాణా షాప్, పాన్ షాప్, చికెన్ మటన్ షాప్, ఫ్రూట్స్ స్టాల్స్, కూరగాయలు అమ్మకం, ఎలక్ట్రికల్ రిపేర్స్, సైకిల్ షా ప్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ.1.00 లక్ష వరకు; రెండవ స్లాబ్ క్రింద ఎ.సి. ఫ్రిడ్జ్ రిపేర్స్ వర్క్స్, ఆటోమొబైల్ స్పేర్స్ యూనిట్స్, బ్యాటరీ సర్వీసింగ్ మరియు సేల్స్, సెల్ ఫోన్ రిపేర్స్ సేల్స్, ఫుట్ వేర్ షాప్స్ అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు వర్కింగ్ క్యాపిటల్, ఫ్యా షన్ డిజైన్, బ్యూటీ పార్లర్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ.3.00 లక్షలు వరకు; మూడవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, రవాణ రంగం మరియు ఫాబ్రికేషన్ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు రూ. 5.00 లక్షల వరకు మరియు నాలుగవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, జన రిక్ మెడికల్ దుకాణాలు మరియు ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు రూ.8.00 లక్షల వరకు ఋణ సదుపాయం కల్పించుటకు ఆన్ లైన్ ద్వారా అర్హులైన మై నారిటీ అభ్యర్థుల నుండి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## వైభవంగా కోసువారిపల్లె ముత్యాలమ్మ జాతర

**తంబళ్లపల్లె మే 11 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండలం కోసువారి పల్లెలో వెలసిన స్థానిక ప్రజల ఆరాధ్య దేవ త ముత్యాలమ్మ జాతర ఆదివారం ప్రజలు వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి దీలు బాణాలు, బాణ సంచా ప్రత్యేక వాయిద్య బృందాలతో ఊరేగింపుగా అమ్మవారికి సమర్పిం చారు. అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు, అర్చనలు, అ భిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులు సమర్పిం చారు. జాతర సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చే యగా ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు, చాందిని బండ్ల మెరమణిలు నిర్వహించారు.

## రాజీవ్ కాలనీలో తాగునీటి బోరుకు మరమ్మతులు

**వేంపల్లి: మే 11 (ప్రభాత వార్త):**

వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజీవ్ కాలనీ లో ఉన్న తాగునీటి బోరుకు మరమ్మతులు చేపట్టారు. గత పది రోజులుగా రాజీవ్ కాలనీ లో ఉన్న తాగునీటి బోరులో భూగర్భ జలాలు అడుగంటి పోయి అ ప్రాంతంలో ఉన్న ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తినాయి. దీంతో అ ప్రాంత ప్రజలు సర్పంచ్ ఆర్. శ్రీనివాసులుకు తాగునీటికి ఇబ్బందులు ఉన్నాయని చెప్పడంతో ఆయన విద్యుత్ మోటార్ కు మరమ్మత్తులతోపాటు అదనపు పైపులు బోర్లలో దించాలని సిబ్బందికి ఆదేశించారు. దీంతో ఆదివారం పంచాయతీ వాటర్ స్కీం సిబ్బంది శివయ్య, సిబ్బంది దగ్గర ఉండి తాగునీటి బోరులో మోటర్ కు మరమ్మతులు చేయించి పైపులు దించి ప్రజలకు తాగునీటిని అందించారు. దీంతో రాజీవ్ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేయడంతో పాటు తాగునీటి ఇబ్బందులు తొలగించిన సర్పంచ్ రాచినేని శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు.ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరావేంపల్లి పంచాయతీ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో త్రాగునీరు రాకపోవడంతో సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయించారు. ఆదివారం బిడాల మిట్ట వీధి, రాజీవ్ కాలనీ తదితర ప్రాంతాల్లో త్రాగునీటి విద్యుత్ మోటార్లు కాలిపోవడంతో ఆ ప్రాంత వాసులకు త్రాగునీరు అందలేదు. వెంటనే సర్పంచ్ శ్రీనివాసులు స్పందించి ప్రజల త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే వెంటనే తన సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కు ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.



# కళ్యాణం కమనీయం శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

భక్తుల కోలాహలం నడుమ అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం... భక్తులను ఆకట్టుకున్న డీజే కోలాటం భజన.





**లక్కిరెడ్డిపల్లె మే 11, ప్రభాతవార్త**

కళ్యాణం కమనీయం రమణీయం శ్రీ శ్రీ మర్రిచెట్టు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం. భక్తుల కోలాహలం నడుమ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణంను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దండే వాండ్లపల్లె నుండి ఉత్సవ విగ్రహాలను బాణాసంచా పేలుస్తూ బ్యాండ్ తాళ మేళాలతో మార్ల రవీంద్రారెడ్డి, దండే వెంకటరమణ కుటుంబ సభ్యులు మర్రిచెట్టు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కి చేర్చారు. వేద పండితులో వెంకటనారాయణ శాస్త్రి బృందం వారిచే గణపతి పూజ, స్వస్తివాచనం, స్వామీ వారికి అభిషేకం, అలంకరణ, నవగ్రహ హోమం, స్వామీ వారి మూలమంత్ర హోమంలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి చెంచులక్ష్మి వారి కళ్యాణోత్సవమును వేద పండితులు నిర్వహించారు. తాళిబొట్టు, పట్టు వస్త్రాలతో అలంకరించి సాంప్రదాయపద్ధంగా కళ్యాణంను నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి వారి ఊరేగింపు మర్రిచెట్టు, రవీందర్ నగర్ కాలనీ దండేవాండ్లపల్లి, లక్కిరెడ్డిపల్లె టౌన్ పరిధిలో డీజే కోలాటం నడుమ నిర్వహించారు.

రెండు వేల మందికి సరిపడా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేయడంతో పలువురు అభినందించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమానికి ఏర్పాటు చేసిన రథంకు సహకరించిన దాతలను కమిటీ నిర్వాహకులు కృత జ్ఞతలు తెలిపారు. చెంచు నాటకం కథ దాతలు సహకారంతో కమిటీ సభ్యులు నిర్వహించినారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆలయ కమిటీ నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు వై ప్రసాద్ యాదవ్, శివ శంకర్ రెడ్డి, రామచంద్రయాదవ్, నరసింహ రాజు నాగేంద్రబాబు, బాలసుబ్రమణ్యం, శివయ్య, దేవేంద్రారెడ్డి, సుధీర్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, దండే వీరయ్య, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా నరసింహా స్వామి కళ్యాణోత్సవం



**మదనపల్లి మే 11 ప్రభాతవార్త**

పట్టణ సమీపము లోని ఆనప గుట్ట శ్రీవారి నగర్లో వెలిసి ఉన్న శ్రీ అభయ నరసింహ స్వామి ఆలయంలో ఆదివారం నరసింహ స్వామి జయంతి సందర్భంగా స్వామివారికి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామి వారికి కళ్యాణోత్సవం జరిపించారు. వందలాది మంది భక్తులు స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొని తిలకించారు. అనంతరం ఆలయంలో శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం నిర్వహించి వైభవంగా పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు రమేష్ స్వామి, ఆలయ ఛైర్మన్ దయ్యాల మల్ రెడ్డి ల ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

## అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు



**మదనపల్లి మే 11 ప్రభాతవార్త**

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, సంస్థ ప్రధాన కార్యదర్శి కవిత రాణి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. పిల్లలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ వేడుకల్లో అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు మాట్లాడుతూ తల్లి గొప్పతనాన్ని తెలియజేస్తూ ఒక కథను చెప్పారు. ఆ కథ విని చిన్నారులు తల్లి ప్రేమను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ప్రధాన కార్యదర్శి కవితారాణి మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని సరిహద్దుల్లో కాపలా కాస్తున్న జవానులకు మరియు వారి తల్లులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ పిల్లలు వేసిన నృత్యాలు, గేయాలు మరియు పెద్దల ప్రసంగాలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఆనంద వృద్ధాశ్రమం, చైతన్య అనాథాశ్రమం సిబ్బందితో పాటు సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ డాక్టర్ జీవీఎస్ బాబు, పట్నం గిరిజమ్మాల్, కృష్ణ చరణ్ పాల్గొన్నారు. బీరంగి రేవతి ప్రత్యేక ఆహ్వానితురాలిగా విచ్చేశారు.

# నాణ్యమైన విద్యకు కేరాఫ్ అడ్రస్ అర్చన విద్యాసంస్థలు




**రాయచోటి, మే 11 ప్రభాతవార్త :**

నాణ్యమైన విద్యకు కేరాఫ్ అడ్రస్ రాయచోటి అర్చన విద్యాసంస్థలని పశు సంవర్ధక శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ డా రమేష్ అన్నారు. ఆదివారం రాయచోటి పట్టణం గాలివీడు రహదారి మార్గంలో గల అర్చన విద్యాసంస్థల యందు కరెస్పాండెంట్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పశుసంవర్ధక డిప్లొమా ఉద్యోగ సాధకుల వేడుకలు మరియు కాన్వకేషన్ కార్యక్రమం, ఆకడమిక్ అచీవ్ మెంట్ 2024 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 50 మంది విద్యార్థులకు కాన్వకేషన్స్ ను ప్రదానం చేసి దుస్సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ డా రమేష్ మాట్లాడుతూ అర్చన విద్యాసంస్థల యందు వెటర్నరీ డిప్లొమా కోర్సు ను అభ్యసించిన విద్యార్థులు ఏక ప్రయత్నంలోనే వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులకు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎమెలిక కావడం హర్షణీయమన్నారు. మూగ జీవాల పట్ల విధులను సక్రమంగా నిర్వహించి, సేవలు చేస్తుండడం అభినందనీయమన్నారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకు కొత్త కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకు వచ్చి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న అర్చన కరెస్పాండెంట్ మదన మోహన్ రెడ్డి కృషి అభినంద నీయమన్నారు. డైట్ లెక్చరర్ మడితాటి నరసింహా రెడ్డి మాట్లాడుతూ అర్చన విద్యాసంస్థల యందు ఈ ప్రాంతాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుంచి వచ్చి అర్చన విద్యాసంస్థలలోని వెటర్నరీ డిప్లమో కోర్సులో చేరుతుండడం రాయచోటి కే గర్వకారణమన్నారు. కరెస్పాండెంట్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోస్టులు సాధించిన వారు ఇంతటి తోనే ఆగకుండా రానున్న రోజుల్లో ఉన్నత విద్యలను అభ్యసించి, పోటీ పరీక్షలకు సిద్ధం అయి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అర్చన విద్యాసంస్థలలో వెటర్నరీ డిప్లమో తో పాటు బి ఎస్సీ నర్సింగ్, బాచ్యులర్ ఆఫ్ ఫిజియోతెరఫీ, బీఎస్సీ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, వివిధ పారా మేడికల్ కోర్సులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. డిఫెన్స్ లో వందలాది మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని, డిఎడ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులు పూర్తి చేసుకున్న వారు అధిక సంఖ్యలో టీచర్ పోస్టులు పొందారన్నారు. ప్రిన్సిపాల్ డా మోలాలి మాట్లాడుతూ అర్చన విద్యాసంస్థలు 2001 వ సంవత్సరం నుంచి ఎంతో మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల డైరెక్టర్ పాపిరెడ్డి లక్ష్మీ, డా ప్రసాద్, లెక్చరర్లు మరియు స్టాఫ్ అనీల్ కుమార్, డా రాజశేఖర్ అధ్యాపకేతర సిబ్బంది రాజశేఖర్ నాయుడు, మాధవ రెడ్డి, ముత్యాల దేవి, శ్రీకాంత్ రెడ్డి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరూ సోదర భావంతో మెలగాలి

ఏదైనా తమ దృష్టికి వచ్చినచో కఠిన చర్యలు తీసుకుంటాం.




**మైదుకూరు మే 11 ప్రభాతవార్త**

పట్టణంలో దేవాలయాలు, మసీదులు మరియు చర్చి లకు సంబంధించిన కమిటీ మెంబెర్స్ తో మైదుకూరు అర్బన్ సిఐ కె.రమణారెడ్డి స్టేషన్లో మీటింగ్ ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక ప్రాంతాలలో సీసీ కెమెరాల ఆవశ్యకత ను తెలియపరిచారు. అంతేకాకుండా పట్టణంలోఅందరూ సోదర భావంతో ఉండాలని ఎలాంటి సంఘటనలు జరిగిన పోలీసులకు సమాచారాన్ని తెలియపరచాలని అలాగే ఆలయాల దగ్గర సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని హిందూ, ముస్లిమ్స్, క్రిస్టియన్స్, అందరూ సోదర భావంతో మెలగాలని చిన్న, పెద్ద సమస్య ఏదైనా కూడా పోలీసు వారి దృష్టికి తీసుకువస్తే పరిష్కారం మార్గాన్ని తప్పకుండా చేస్తాం అన్నారు. సమస్యలపై సిఐ వారితో ఏదైనా చెప్పాలన్నప్పుడు కొందరు యువత చెడు దారిన పడుతూ బైకులపై రహదారిలో అధిక స్పీడ్ తో వెళ్లడం, సైలెన్స్ సౌండ్ చేస్తూ వెళ్లడం, ఇతరులను ఇబ్బందులకు గురిచేస్తూ తిరుగుతున్నారని తెలపడంతో అలాంటి సంఘటనలు ఏదైనా ఎక్కడైనా పట్టణంలో జరిగిన వారి ఫోటో వాహనం నెంబర్ తెలియజేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిలిచిన వెంటనే ఆలయ కమిటీ సభ్యులు అందరూ వచ్చినందుకు సీఐ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంకాలమ్మ జాతరకు ఆలయం ముస్తాబు



జాతరకు ముస్తాబవుతున్న అమ్మవారి ఆలయం

**పీలేరు మే 11 ప్రభాతవార్త :**

పీలేరు మండలం, వేపులబైలు పంచాయతీ. జంగంపల్లి వద్ద వెలసిన శ్రీఅంకాళమ్మ ఆలయంలో సోమవారం నుంచి రెండు రోజులపాటు జరగనున్న జాతరకు అంతా సిద్ధం చేసినట్లు ఆలయ నిర్వాహకులు ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేకాలంకరణ, హోమాలు, అభిషేకం, భక్తులకు తీర్చి ప్రసాదాల వినియోగం, రాత్రికి చాందినీ బండ్లు. చెక్కభజన, కోలాటాలు, మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. మంగళవారం ఉదయం అమ్మవారికి బోనాలు, ముక్కుపుడకల అలంకరణ, వంట కార్యక్రమాలుంటాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని, అలాగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం




**బద్వేలు, మే 11, ప్రభాతవార్త**

బద్వేల్ మున్సి పాలిటీ పరిధిలోని కుమ్మర కొట్టాలలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ పదవ వార్షికోత్స్నవ పురస్కరించుకొని స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అలాగే సాయంత్రం స్వామివారి ఊరేగింపు గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి నీరు వార పోసి స్వాగతం పలికారు.

## వీరమరణం పొందిన మురళి నాయక్‌కు శ్రద్ధాంజలి



**మదనపల్లెక్రైమ్, మే 11 ప్రభాతవార్త..**

జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ జరిపిన దాడిని తిప్పికొడుతూ దేశ రక్షణలో ప్రాణాలర్పించిన సత్యసాయి జిల్లా వాసి మురళి నాయక్‌కు మదనపల్లెలో శ్రద్ధాంజలి ఘటించారు. పట్టణంలోని సేవాలాల్ సర్కిల్ వద్ద భారతీయ జనతా గిరిజన మోర్చా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో పలువురు నాయకులు మురళి నాయక్ త్యాగాన్ని కొనియాడారు. బిజెపి నాయకులు బండి ఆనంద్ మాట్లాడుతూ మురళి నాయక్ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మురళి నాయక్‌ను కన్న తల్లిదండ్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అమర జవాను ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి సత్య, మఠం కిరణ్, జర్మన్ రాజు, శ్రీకాంత్, నారదరెడ్డి, కిరణ్, భాను ప్రకాష్, పురుషోత్తం, విష్ణువర్ధన్, రాలు మహేష్ తదితరులు పాల్గొన్నారు. వారంతా మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**సుండుపల్లి, మే 11, ప్రభాతవార్త**



మండల పరిధిలోని పెద్దినేని కాలు గ్రామం బేరిపల్లి దగ్గర వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ఈరోజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణము అంగరంగ వైభవంగా జరిగిందని ఆలయ నిర్వాహకుడు బచ్చు. శ్రీధర్ తెలియజేశారు. బేరిపల్లి ఆడపడుచుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అంతేకాకుండా ఆడపడుచులు అందరూ కలిసి స్వామి వారికి లక్ష్మీకాసులు బహూకరించడం జరిగిందని, భక్తులందరూ స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు, కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు స్వామివారికి సమర్పించుకున్నారని ఆలయ కార్య నిర్వహకుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బచ్చు. శ్రీధర్ దంపతులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకులు వెంగల్ రెడ్డి సహకారంతో మజ్జిగ వితరణ




**బద్వేల్ అర్బన్ మే 11 ప్రభాతవార్త :**

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదివారం అన్నా క్యాంటీన్ వద్ద ఉన్నటువంటి మంచినీటి చలివేంద్రం ఆవరణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి గారి సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని టిడిపి యువ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ దెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, శివ మొబైల్స్ వల్లంకొండు శివకుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్ధయ్య, చింతకుంట రవికుమార్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి చలివేంద్రానికి సహకరించడమే కాకుండా మజ్జిగ వితరణకు సహకరించిన టిడిపి నాయకులు గుర్రంపాటి వెంగల్రెడ్డి గారిని శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# జవాన్‌కు నివాళులు

**వేంపల్లి: మే 11 (ప్రభాత వార్త):**

ఆపరేషన్ సింధూర్ విజయవంతం కోసం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడి చేసిన యుద్ధం లో సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలం, కల్లి తాండ గ్రామంలో అగ్ని వీర్ జవాన్ మురళి నాయక్ వీర మరణం పొందారని వేంపల్లె కు చెందిన గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ కొనియాడారు. ఆదివారం ఆయన కల్లి తాండ కు వెళ్లి వీర మరణం పొందిన జవాన్ కు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మరణించిన జవాన్ కకుటుంబానికి ఎళ్ల వేళలా అండగా ఉంటుందని చెప్పారు. వారి కుటుంబానికి తక్షణ సాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి 50 లక్షల రూపాయలు, 5 ఎకరాలు భూమి, 300 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన వ్యక్తిగత సాయంగా 25 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. వారి కుటుంబానికి ఎటువంటి సహాయం అయినా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని గిరిజన కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ తెలిపారు.




## ఎద్దుల బండలాగుడు పోటీలు

**ప్రొద్దుటూరు అర్బన్, మే 11 ప్రభాతవార్త :**

నియోజకవర్గ పరిధిలోని పొట్టిపాడురోడ్డు నందు వృషభరాజము సంస్మరణ సందర్భంగా మాజీ ఎంపిటిసి పొట్టు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూకేటగిరి బండలాగుడు ఫోటీలను ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ బండలాగుడు పోటీలలో మొదటి బహుమతిగా 50 వేల రూపాయలను గుంటూరు జిల్లా పెద్దగొట్టిపోడు ఎద్దులు, రెండవ బహుమతిగా 40 వేల రూపాయలను కాజీపేట మండలం రౌలత్కాన్ ఎద్దులు, మూడో బహుమతిగా 30 వేల రూపాయలను సికే దీన్నే మండలం తాడిగట్లకు చెందిన ఎద్దులు, నాలుగవ బహుమతిగా 20వేల రూపాయలను ప్రొద్దుటూరు తిమ్మయ్య కాలనీకి చెందిన ఎద్దులు, ఐదవ బహుమతిగా పదివేల రూపాయలను పెల్లి మరి మండలం బాలయ్య పల్లె గారి పల్లకి చెందిన ఎద్దులు విజేతలుగా నిలిచాయి. ఈ విజేతలకు ఇచ్చిన బహుమతుల్లో మొదటి నుంచి ఐదు వరకు వరుసగా బాలమ్మ గారి బొట్టు లక్ష్మిరెడ్డి, బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, యువ నాయకులు బచ్చల వీర ప్రతాప్, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి లు, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, కందుల మునిరెడ్డి, ఉప్పాగు సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ పొలకల వెంకట్రామిరెడ్డి బహుమతులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొండ్రెడ్డి శివచంద్రారెడ్డి, యువనాయకుడు బచ్చల వీరప్రతాప్, మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వర్ రెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వివిధ స్థాయి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి ప్రజలకు ఉచిత మజ్జిగ సరఫరా చేశారు.



## ఎమ్మెల్యే పుట్టాచే సిమెంట్ రోడ్డు ప్రారంభం

**దువ్వూరు, మే 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 20 లక్షల రూపాయలతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్డును ఆదివారం మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దువ్వూరు మండలంలో సుమారు 3కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు వేశామని పేర్కొన్నారు. మండలాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటామని తెలిపారు. అలాగే గ్రామంలో జరుగుతున్న గంగమ్మ జాతర సంధర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి మాజీ కౌన్సిలర్ తాటి శ్రీనివాసులు, సర్పంచ్ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వీర జవాన్ మురళీ నాయక్‌కు నివాళి

**జమ్మలమడుగు, మే 11, ప్రభాతవార్త:**

దేశ సరిహద్దుల్లో ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన వీర జవాన్ మురళీ నాయక్ భౌతిక కాయాన్ని ఆయన స్వగ్రామం అనంతపురం జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ గ్రామంలో జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి చిదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి సందర్శించి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షులు డా.చదిపిరాళ్ల రాజేష్‌రెడ్డి, జమ్మలమడుగు మార్కెట్ యార్డు ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

